# పరోపకారమా! వర్ధిల్లు...

## పాలగిరి వేణు



'బడ్జెట్ మీటింగు' పూర్తి చేసుకొని ఇల్లు చేరుకొనేసరికి రాత్రి తొమ్మిదయింది. స్కూటర్ని 'అప్రోచ్‌రాంప్'లోనే 'పార్క్' చేశాను.

'చన్నీళ్ళ'తో స్నానం చేశాకగాని ప్రాణం స్థిమితపడలేదు.

మా ఆవిడ 'కాఫీ' యిస్తానంటే వద్దని, ఒకేసారి భోజనాన్ని వడ్డించమన్నాను.

అన్నం ముద్దలా వుంది వేపుడు మాడిపోయి వుంది పులుసులో వుప్పెక్కువ. పెరుగు పుల్లగా వుంది.

ఆకలికి రుచి తెలియకపోయినా కడుపు నిండా తిన్నాను. తిన్నాక పెరట్లో బాదం చెట్టు కింద వాలుకుర్చీవేసుకొని అలా విశ్రమించాను.

పెద్దబ్బాయి ఏదో ఇంగ్లీషు పద్యాన్ని గట్టిగా చదువుతూ కంఠతా పెడ్తున్నాడు.

మా ఆవిడ వంటింట్లో ఏదో చప్పుడు చేస్తోంది.

చల్లనిగాలితో వాతావరణం హాయిగావుంది. బాదంచెట్టులోంచి వీధి 'లైటు' వెలుతురు జల్లు జల్లుగా పడుతోంది. అలా కళ్ళుమూసుకున్నానేమో నిద్ర పట్టేసింది.

"బాలూ!" అంటూ చెవిలో పిలిచినట్లయ్యింది. మెల్లగా కళ్ళు తెరిచాను. ఎదురుగ్గా సిమ్మెంటు బెంచీమీద 'విస్సూ' కూచుని వున్నాడు.

"ఏరా బాలూ! నీతో అర్జంటు పని పడి వచ్చాను."

"విస్సూ! ఏం పనిరా? యీ టైంలో... డబ్బేమైనా కావాలా?" 'విస్సు' అవసరాలు నాకు బాగా తెలుసు. అందుకే అడిగాను.

"కాదురా బాబూ! మా చినమావయ్య కూతురు కూతురికి అన్నప్రాసనట ... మమ్మల్ని వున్నఫళంగా రమ్మని టెలిగ్రాం యిచ్చారు. రజని వాళ్ళను "జనతా" కు ఎక్కించి వస్తాను నీ 'స్కూటర్' కావాలి!" అంటూ 'విస్సూ' వివరిస్తున్నాడు.

"నీవు వెళ్ళటంలేదా ?" అంటూ అడ్డు తగిలాను

"ఎన్నిసార్లని వెళ్ళనా బాబూ! ప్రతి చిన్నదానికి టెలిగ్రామో, ట్రంకాలో చేసి కూచుంటారు మా వాళ్ళు . ఈసారి రజనిని, బాబుగాణ్ణి పంపిస్తాను. నాకు వచ్చే జీతమంతా యీ రాకపోకలకే సరిపోతోంది ... 'ఆటో' కోసం 'ట్రై' చేశాను. లాభం లేకపోయింది" విస్సూ యింకా ఏదో చెప్పబోతున్నాడు...

"సరేలే! తీసుకెళ్ళు" అంటూ మా పెద్దబ్బాయిని పిల్చి, టేబిల్ మీదున్న 'స్కూటర్ కీస్' తీసుకురమ్మన్నాను.

"పెట్రోల్ రిజర్వ్‌లో వుంది"

"ఫర్వాలేదు, రామారావు దగ్గర రెండు సీసాలు తీసుకుంటాను" మా పెద్దబ్బాయి 'కీస్' తెచ్చిచ్చాడు. విస్సు చేతిలో పెట్టాను.

"పని అవుతూనే వచ్చేస్తావుగా"

"రెండు కళ్ళో వచ్చేస్తాను...స్కూటర్ని రాంప్‌లోనే వుంచమంటావా? లేక నిన్ను లేపమంటావా ?"

"వద్దు లేపు."

విస్సు స్కూటర్ని స్టార్ట్ చేసుకొని రయ్యిని దూసుకెళ్ళిపోయాడు.


"విశ్వనాథంగారు నిటువెళుతున్నారేమిటి?" అంటూ మా ఆవిడ నా ఎదురుగ్గా సిమ్మెంటు బెంచీమీద కూచుంది. అన్నం, వేపుడు, పులుసు, పెరుగు ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి. మౌనంగా వుండిపోయాను.

"సెకండ్ షో సినిమాకా?"

ఆరాలు మొదలెట్టింది...ఇక లాభంలేదు.

"కాదు, రామగుండం స్టేషనుకు. 'జనతా'కు వాళ్ళావిడను, అబ్బాయిని వదిలి వస్తాడట. రెండుకంటా వచ్చేస్తానన్నాడు. స్పీడు వెళ్ళొద్దన్నాను. జాగ్రత్తగా వెళ్తానన్నాడు. స్కూటర్‌కేమీకాదు."

"మీ యిష్టం స్వామీ! యిలా పదిమందికి బండి యిస్తూనే వుండండి జీతమంతా దాని రిపేర్లుకే సరిపోతుంది. వెధవ మొహమాటమూనూ మీరూనూ. ఎవ్వరికీ బండిని యివ్వనని ఖచ్చితంగా చెప్పలేరూ" నసుగు



ఓం శ్రీ మాత్రే నమహః

# నవశక్తి నిలయం నుంచి భక్తులకు వినూత్న అవకాశము

శ్రీ మురుగన్స్ మరియు జగద్గురువుల ఆశీర్వాదముతో దైవదత్తమైన వస్తువు రూపొందించు సంస్థ

శ్రీ కంచి కామకోటి శ్రీ జయేంద్ర సరస్వతి,
శ్రీ శృంగేరి శారదాపీఠ మహా సన్నిదానము,
గోండల్ శ్రీ ఆచార్య శ్రీ శరణతీర్థ మహరాజ్,
మరియు ఇతర ఋషి తుల్యులు.

| | | |
|---|---|---|
| 1. | శ్రీ మహామేరు (పంచ లోహాలు) $2\frac{1}{4}'' \times 2\frac{1}{4}''$ | రూ. 450—00 |
| 2. | శ్రీ మహామేరు (పంచ లోహాలు) $1\frac{3}{4}'' \times 1\frac{3}{4}''$ | రూ. 250—00 |
| 3. | దృష్టి నివర్తి యంత్రము. | రూ. 45—00 |
| 4. | దృష్టి నివర్తి డాలర్ (ఈ యంత్రము కలిగియున్న వారికి దుష్ట శక్తుల ప్రభావాన్ని తొలగించి, దృష్టి దోషమును హరించి ప్రమాదములు మొదలైనవి జరగకుండును. ఎటు వంటి ఒడుదుడుకులు, కష్టములు సంభవించకుండా కాపాడును. గృహములోగాని, వ్యాపారములోగాని కూడ ఉంచుకొనవచ్చును). | రూ. 37—00 |
| 5. | వివాహప్రాప్తి డాలర్ (వివాహములు త్వరగా జరుగుటకు) | రూ. 45—00 |
| 6. | ధనప్రాప్తి డాలర్. | రూ. 45—00 |
| 7. | కామాక్షి డాలర్. | రూ. 45—00 |
| 8. | శ్రీ చక్రం యంత్రం 3" × 3" | రూ. 115—00 |
| 9. | శ్రీ చక్రం డాలర్. | రూ. 45—00 |
| 10. | స్ఫటికమాల 54 పూసలు | రూ. 60—00 |
| 11. | ఒరిజనల్ తామరమాల 54 పూసలు | రూ. 100—00 |
| 12. | నవగ్రహ డాలర్లు (9 రకములు) ఒక్కొక్కటి. | రూ. 37—00 |
| 13. | రుద్రాక్షమాల 54 పూసలు | రూ. 250—00 |
| 14. | ఎలక్ట్రానిక్ బ్రాస్‌లెట్ 12 రాసులు ఒక్కొక్కటి | రూ. 20—00 |
| 15. | అష్టలక్ష్మి మరియు ఇతర దేవతా డాలర్ [ఎంబోసిడ్‌నమూనా] | రూ. 105—00 |

ఆర్డరుతో సరుకు విలువపై 25 శాతమును ముందుగా పంపవలెను.
వస్తువులు వి.పి.పి. పోస్టు ద్వారా పంపబడును.

సంప్రదించండి.

విశ్వకర్మజ్ఞ శ్రీ విద్యా వుపాసక స్వామిజి,

శ్రీ ఎస్. టి. మురుగభూషణం.

(ప్రెసిడెంట్ మరియు సలహాదారుడు)

నవశక్తి నిలయం,

153, లాయడ్స్‌రోడ్, గోపాలపురం, మద్రాసు-600086.

ఫోన్ : 812013.    ఉత్తర ప్రత్యుత్తరములు తమిళము మరియు ఇంగ్లీషులో.


## పరోపకారమా! వర్ధిల్లు...

తూనే వుంది. వసగడంతో పాటు గొణుగుడు కూడ జత కల్పింది.


"అవసరమని యిచ్చాను" అన్నాను విసుగ్గా.

"ప్రతివాడి అవసరానికి మీరే వున్నారా? మీ స్కూటరే కావల్సి వచ్చిందా? నాకు తెలియక అడుగుతాను—తలమాసిన ప్రతి వెధవా మీ స్కూటర్నే అడుగుతారేమిటండీ!..."

లోన చిన్నాడి వీపు పగిలినట్టుంది. కెవ్వున కేకలేస్తూ ఏడ్పు మొదలెట్టాడు. మా ఆవిడ లోనికెళ్ళింది పరుగులాంటి నడకతో. పెద్దోడి వీపు మోగింది. చిన్నాడు వూరుకుండి పోయాడు పెద్దోడు ఏడ్పుకులంకె పెట్టాడు.

బలవంతంగా కళ్ళు మూసుకున్నాను.

మేమున్న 'కాలని'కి రావుగుండం స్టేషను కెళ్ళాలంటే మాకు ఏలాటి ప్రయాణ సౌకర్యాలు లేవు. హైదరాబాద్ కెళ్ళే బస్సులు స్టేషను ముందే వెళ్ళాయి. కాని రైళ్ళు వచ్చే సమయానికి బస్సుల్లేవు. —'ఆటో'లు కూడా దొరకవు రైలు కెళ్ళాలంటే ఏవరిదో స్కూటర్ని అడిగి వెళి రావటం పరిపాటి మా అందరికీని. నిజం చెప్పాలంటే మా "ఫ్రెండ్ సర్కిల్"లో నా కొక్కడికే స్కూటరుంది. మొదట్లో గర్వకారణమయినా యిప్పుడు "స్కూటరెందుకుంది స్వామీ" అంటూ బాధ పడుతున్నాను. మా బామ్మర్ది గారు అంటే మా ఆవిడ తమ్ముడు 'కెనడా'లో వున్నాడు. వాడు 'డాలర్స్' పంపటం, తద్వారా 'చేతక్'ని సంపాదించడం జరిగింది. అంటే "స్కూటర్" మీద సర్వాధికారాలు మా ఆవిడకే వున్నాయి

నేను మా ఆవిడగారి భర్తగార్ని కాబట్టి ఆ సర్వాధికారాల్ని ఆమోదించాను. కాని ఆమె ఆజ్ఞలను పాటించే అవకాశం మాత్రం కలగ లేదు. ఎందుకంటే 'నేను మొగవాణ్ణి' కాబట్టి...

ఓ పదిహేను రోజుల క్రిందట సుబ్బారావు ఏదో అర్జంటూ పనుందంటు 'గోదావరిఖని' వెళ్ళాలని స్కూటర్ని తీసుకెళ్ళాడు. వచ్చేటప్పుడు ఎక్కడ గుద్దాడో, ఎవర్ని గుద్దాడో తెలియదు కాని, ముందు వైపు మాత్రం పెద్ద నొక్కు పడింది. మెకానిక్ రాజుని అడిగితే 'ఏ గాడీ హైదరాబాద్‌కో లేకీ జానైక సాబ్'' అంటూనే చెక్క సుత్తితో ఆ నొక్కు మీద రెండుదెబ్బలేశాడు. రంగైతే పూడలేదుకాని నొక్కులు మాయమయి 'ఫిట్'గా 'సెట్' అయ్యింది. దెబ్బకు ఐదు రూపాయల చొప్పున ఒక నిముషంలో పది వసూలు చేశాడు మెకానిక్‌రాజు. ఈ సంగతి సుబ్బారావుకు నోటిమాటగా చెప్పాను. ఎంత సేపు మెకానిక్ రాజును పొగుడుతున్నాడేగాని సుబ్బారావు నొక్కులకయిన రిపేరు ఛార్జీ సంగతి ఎత్తనేలేదు. ఆ రోజు సుబ్బారావు వెళ్ళిన అర్జంటు పని సూపర్ బజార్లో ఒక 'బీర్' బాటిల్ తెచ్చుకొందామనట ... అన్నీ యిల్లాంటి 'అర్జంటు' పనులుంటాయి అందరికీను...

ఓ వారం రోజుల క్రిందట జాన్సన్‌శాస్త్రి అలా 'ఫ్యాక్టరీ' వరకు వెళ్ళొస్తానని, ఓ పది నిమిషాల్లో వచ్చేస్తానని, రెండుగంటల్లో తిరిగొచ్చాడు ''చూడు బ్రదర్! క్లచ్‌వైరు బ్రేకు అంత 'లూస్'గా వున్నాయేంటి? సర్వీసింగ్ చేయిస్తున్నావా? లేదా!? ఆ 'బీటింగ్' చూశావా? ఎంత దరిద్రంగా వుందో?'' అంటూ స్కూటర్ని నా ముందే పార్క్ చేసి తాళపు గుత్తుల్ని చేతిలో వుంచి, యింకో అర్జంటు పనుందంటూ వెళ్ళిపోయాడు.

క్లచ్‌వైరు విరిగిపోయి వుంది 'బ్రేక్' పడడం లేదు. 'హెడ్ లైటు' వెలగటంలేదు. మెకానిక్ రాజుకు చూపించాను. ''ఏ గాడీ హైదరాబాద్‌కో లేకీ జానైకా సెబీ!' అంటూనే మెకానిక్ రాజు 'సర్వీసింగ్'చేశాడు. క్లచ్ వైరు కొత్తది వేశాడు. 'బ్రేక్' ఫిట్ చేశాడు ఏదో 'పాయింట్స్' సెట్ చేశానన్నాడు. 'బీటింగ్' బ్రహ్మాండం అన్నాడు. 'థరీ గ-పీస్' అంటూ ఇంగ్లీషులో చార్జ్ చేశాడు. రెండు ఇరవైలు యిచ్చాను. చిల్లర లేదంటూనే ఇంకోసారికి సర్దుతానన్నాడు.

''ఫిర్! కబ్! ఆతా సాబ్!!'' అంటూ తన సహజమైన వ్యాపార ధోరణిలో మాట్లాడాడు. ఏమీ లేనిచోట 'ఆముదం చెట్టే మహా వృక్షమన్నట్లు' వున్నాడు ఈ మెకానిక్ రాజు.


మళ్ళీ ఆ రోజు విస్సుగాడు.

''ఇక లేవండి. లోన శుభ్రంగా పడుకోక'' అంటూ మా ఆవిడ నన్ను కదిపింది. వాలు కుర్చీని మడిచి చేతో పట్టుకొని, 'స్టోరు రూం'లో నుంచి 'బెడ్ రూం'లో కెళ్ళాము పడుకోడానికి.

''చూడండీ! స్కూటర్ని ఏదో ప్రాణం మీదకొచ్చే అవసరం వుందంటే, యిస్తానంటే నేనేం తప్పు పట్టను. విశ్వనాథం గారికి పెళ్ళిగాం వచ్చి రెండు గంటలయ్యిండాలి కదా! శుభ్రంగా పది గంటలకెళ్ళే బస్సులో వెళ్ళొచ్చు గదా! ... పెట్రోలు ఖర్చని మనమే ఎక్కడికీ వెళ్ళమే! అల్లాంటిది మీ స్నేహితులు మీ స్కూటర్ని యిష్టమొచ్చినట్లు వాడేస్తున్నారు కదా! పోనీ పెట్రోలు పోయించుకుంటారా! అదీ వుండదు. ఈ తప్పంతా మీది ... మీ మొహమాటమూనూ, చేతకాని తనమూ! తీసుకెళ్ళేవారు ఏదైనా 'ఆక్సిడెంట్' చేశాడనుకోండి...'' అంటూ మా ఆవిడ పెద్ద లెక్చరిస్తూంటే నాకు ఒళ్ళు మండుకొచ్చింది.

''నోరు మూసుకు పడుకుంటావా? లేదా? పెద్ద సొద'' అంటూ గట్టిగా కోప్పడుతూవినుక్కున్నాను. మా ఆవిడనోటితో బాటు కళ్ళు కూడ మూసుకున్నట్లుంది. ఓ ఐదునిమిషాలయ్యాక 'గురక' పెట్టడం మొదలయ్యింది.

అవును యిదంతా నా అసమర్థతే! లేకపోతే ప్రతి వెధవా నన్ను, నా స్కూటర్ని తెగ పొగిడేసి, ఏదో 'అర్జంటు' పనుందంటూ జేబుల్లోంచి 'స్కూటర్ కీస్' లాక్కొని, నా కళ్ళ ముందే స్కూటర్ని 'స్టార్ట్' చేసి, పిచ్చి పిచ్చిగా 'గేర్సు' మార్చి 'రేసుగుర్రం'లా 'గ్యాలప్' చేయించడం, ఇక లాభంలేదు ... 'ఫుల్‌స్టాప్' పెట్టేయ్యాలి. ఎవరడిగినా స్కూటరివ్వకూడదు – అంటూ ధృఢమైన నిర్ణయం చేసుకున్నాను ... నిద్ర పట్టొంది అల సోకగా ... దోమలు తెగ కుట్టేస్తుంటే నిద్ర సరిగా పట్టడంలేదు...'దాహం' అయితే లేచి, లైటు వేసి, 'టేబుల్' మీదున్న నీళ్ళ గ్లాసు పందుకుని దాహం తీర్చుకున్నాను. 'అలారం పీస్' నాలుగ్గంటలు చూపిస్తోంది. స్కూటర్ గుర్తొచ్చింది. తలుపు తీసి చూశాము. స్కూటర్ లేదు. 'విస్సు యింకా రాలేదన్నమాట. 'జనతా' రామగుండానికి రాత్రి ఒంటిగంట ప్రాంతాని కంతా రావాల్సి వుంది; జనతా లేటేమో?' సమాధాన పరుచుకోబోయాము. నిద్ర పట్టడంలేదు. 'రాంప్‌వే' లోనే అటూ యిటూ తిరుగుతూ స్కూటర్ గురించే ఆలోచిస్తున్నాను. ఏదైనా ఆక్సిడెంట్ జరిగితే! ఒక్కసారిగా గుండె ఆగినట్లయ్యింది యీ వూహతో. రోడ్డు కూడా బావుండదు. అందులోను 'హెవీ ట్రాఫిక్'



వర్షంపుణ్యమా అంటూ రోడ్డంతా గుంటలు పడి, గోతులతో మరీ అధ్వాన్నంగా తయారయింది రోడ్డు బావున్న చోటేమో యిసుకతో పేరుకుపోయి వుంది. బండికేదైన జరిగితే... సరిగా పది రోజుల క్రిందట 'జ్యోతినగర్ కాలనీ' వద్ద రాత్రి ఒంటిగంటప్పుడు, స్కూటరొకటి లారీకి ఢీకొంది. స్కూటర్ పచ్చడయిపోయింది కాని లారీ కేమీ కాలేదు. స్కూటర్ నడుపుతున్నతను అక్కడికక్కడే... అలాగే 'విస్సూ' కేమైనా? అదో రకమైన భయంతో, పిచ్చి పిచ్చి భయంకరమైన ఆలోచనలతో మెదడు, శరీరం మొద్దుబారిపోయాయి. రోడ్డుమీద కొచ్చి నిలబడ్డాను. నిశ్శబ్దంగా వుంది వాతావరణం.

"ఏమండీ! బాలూగారూ!! ఈవేళప్పుడు మీరు...?" అంటూ ప్రశ్నించాడు రామారావు సైకిల్నాపి.

"ఏం లేదండీ! నిద్ర పట్టడం లేదు. ఇంట్లో వుక్కపోస్తూంటే అరుబైటకొచ్చి అలా గాలికోసం నిలబడ్డాను."

"షిఫ్టు మండి ఇప్పుడే వస్తున్నట్టుంది" అంటూ రామారావుగార్ని ప్రశ్నించాను.

"బాగా రొంప పట్టింది. "అనీజి"గా వుంది... "షిఫ్టు ఇన్‌ఛార్జ్"కు చెప్పి రెండు గంటలు పర్మిషన్ తీసుకొస్తున్నాను. మీకేంటండీ "వైట్ కాలర్స్" మేము చూడండి ... రాత్రనక పగలనక కష్టపడి, చెమటోడ్చి..." అంటూ రామారావు సైకిల్ దిగాడు. జిడ్డు వెధవ, పట్టుకుంటే ఓ పట్టాన వదలడు దేశానికంతా తనొక్కడే కష్టపడుతున్నట్టు ఫోజెక్కువ. రామారావు కష్టాలకు అంటకత్తెర వేయాల్సిందే.

"ఏంలేదండీ! మా 'విస్సూ'గాడున్నాడే! రాత్రి జనతాకు వాళ్ళావిడను, అబ్బాయిని వదిలొస్తానని నా స్కూటర్ తీసుకెళ్ళాడు. ఇంతవరకు రాలేదు అందుకని ఇలా బైటికొచ్చి నిలబడ్డాను" అన్నాను నాలో వున్న కంగారును కొంత అపుకుంటూ...

రామారావు పెద్దగా నవ్వాడు...

"ఎందుకండీ కంగారు పడుతున్నారు! జనతా లేటుగా వచ్చిందేమో. మిగతా సంగతి మీకు తెలుసుగా... ఈ టయానికక్కడ రాక పోయిందేమో. మీరు అనవసరంగా భయపడకండి .."

"అది కాదు రావుగారూ? రోడ్డు బాగా



లేదు. యీ మధ్య 'యాక్సిడెంటు' కూడ ఎక్కువయ్యాయి. బండికేమైనా ఫర్వాలేదు గాని మనిషి కేమన్నా అవుతే..."

రామారావు మళ్ళీ బిగ్గరగా నవ్వాడు ... నవ్వుతోబాటు ముసి ముసి దగ్గులు కూడ...

"ఏం కాదండీ! విస్సూగారు ఎంత జాగ్రత్తగా బండి నడుపుతారో మీకు తెలుసు కదా? 'ఆక్సిడెంటు' అయ్యే అవకాశమేలేదు ఆ మరిచాను. బండికి 'ఇన్సూరెన్స్'వుందిగా? అయితే యింకేం బాధలేదు. అది కాదు బాలూగారూ! ఎందుకు మీరిలా బెంబేలు పడుతున్నారో అర్థం కావటంలేదు. నా స్కూటరుంది చూశారు? ఎంతమంది తీసుకెళ్తుంటారో తెలుసు కదా? ఇంతవరకు

### బాట

నేనూ
ఒక
బాటసారిని!
కావాలని
ఉబలాట పడుతున్నా!
కానీ
నాకు
బాట
కన్పించడంలేదు.

– బిట్టు

ఎల్లాంటి చిన్న 'ఆక్సిడెంటు' కూడ కాలేదు. అవసరానికి యివ్వకపోతే ఎందుకండీ?" అంటూ రామారావు చెప్పకు పోతున్నాడు. రామారావుకక్కడ స్కూటరుంది దాన్ని పువ్వులో పెట్టి పూజిస్తాడు రోడ్డుమీద కదిలితే ఎక్కడ 'టైరు' అరుగుతుందోననే మనస్తత్వం కాని కంపెనీ వాళ్ళిచ్చే అలవెన్సు మాత్రం తీసుకొంటాడు, అప్పుడప్పుడు స్కూటరు వాడుతున్నట్టు చూపిస్తూ. రామారావు తన స్కూటర్ని యింతవరకు ఎవ్వరికీ యిచ్చినట్టు నేను వినలేదు. చూడలేదు ఎవ్వరైనా అడిగితే (ఖర్మకాలి) పెట్రోల్ నిండుకుందనో, టైర్లలో గాలి లేదనో, బ్రేకు సరిగా పడటంలేదనో చెప్తూనే మా యింటి వైపు చేయి చూపించి నట్టు

దాఖలాలు వున్నాయి. ఆఫీసుకు మాత్రం తరుచూ సైకిలే వాడతాడు

"బాలూగారూ! ఇక వెళ్ళి పడుకోండి. అన్నిటికీ భగవంతుడున్నాడు. మీ స్కూటర్ కేమీ కాదు" అంటూ ధృఢంగా చెప్పి నా భుజమ్మీద చేయి వేశాడు మాట వినికపోతే ఇంట్లోకి గెంటేలా వున్నాడు

"ఏమయితే అది అవుతుందిలే" అని నేను కూడా మొండిగా కదిలి కళ్ళు మూసుకు పడుకొన్నాను అప్పటికి ఐదు అయినట్లుంది. ఇంకో ఐదునిముషాలు గడిచాయి

'బజర్' మోగుతోంది వినగ్గా తలుపు తీసి చూశాను. ఎదురుగా రామారావు నిలబడి వున్నాడు. లైటు వేశాను

"ఏమయింది?"

మనిషి బాగా కంగారు పడుతున్నాడు, ముఖమంతా చెమట పట్టింది.

"బాలూగారూ! మీ స్కూటర్ మా యింట్లో వుంది. మీ దాంట్లో పెట్రోల్ లేదని, మీ బండి మా యింట్లోనే వుంచేసి, మా పిచ్చిదాన్నడిగి (వాళ్ళావిడకు మరోముద్దు పేరు) నా స్కూటర్ని తీసుకెళ్ళాడట. అయ్యో! ఇదీ సంగతి రోడ్డు బాగోలేదు. ఏదయినా ఆక్సిడెంట్ జరిగితే!..." అంటూ వాగేస్తున్నాడు రామారావు.

"ఏం కాదండీ! మీరేం భయపడనవసరం లేదు. విస్సు ఎంత జాగ్రత్తగా బండి నడుపుతాడో మీకు తెలుసు కదా? అన్నిటికి భగవంతుడున్నాడు" అంటూనే మొదలెట్టే సరికి, కోపంగా నావైపు చూస్తూ వడివడిగా బైటికి వడిచాడు. రామారావుకు ధైర్యం చెప్దామని ఆయన వెంట వెళ్ళబోయాను. కాని అప్పటికే వీటో దూరంగా వెళ్తున్నట్టు కనిపించింది. సరేలే! అనుకుని తలుపుమూసి మళ్ళీ పడక మీద పడ్డాను

'బజర్' మోగుతోంది...

తలుపు తీసి చూశాను కదా! ఎదురుగ్గా సుబ్బారావు, జాన్సన్ శాస్త్రి...

"సుబ్బారావు అర్జంటుగా నాగపూర్ వెళ్ళాలట...జి. టి కెళ్ళాలనుకుంటున్నాడు. ఓసారి నీ స్కూటరిస్తే" అంటూ జాన్సన్ శాస్త్రి, సుబ్బారావుకు వకాల్తా పుచ్చుకొని...

నా కుడిచేతిని రామారావు యింటి వైపు చూపిస్తూంటే సుబ్బారావు, శాస్త్రి నన్ను పిచ్చోడిలా చూస్తూ నిలబడిపోయారు .. అర్థంగాక ...